గ్రంథాలయం.. నిరుపయోగం

- నిధులు రాలేదని నూతన భవనానికి తాళం
- అద్దె భవనంలో కొనసాగింపు
- సౌకర్యాల లేమితో ఇబ్బందులు పడుతున్న పాఠకులు



కాంట్రాక్టర్ తాళం వేసిన గ్రంథాలయ భవనం



షటర్లో కొనసాగుతున్న గ్రంథాలయం

కొత్తూరు: అన్ని ఉన్న అల్లుని నోట్లో శకుని అన్న చందంగా మారింది కొత్తూరు గ్రంథాలయం పరిస్థితి. గత భవనంలో పలు సౌకర్యాలు లేక పాఠకులు ఇబ్బందులు పడ్డారు. కాగా పాఠకులకు అన్ని సౌకర్యాలు, వసతులతో కూడిన నూతన భవనాన్ని సుమారు రూ.75 లక్షలతో నిర్మించేందుకు రెండేళ్ల క్రితం పనులు ప్రారంభించారు. మంజూరైన 75 లక్షలతో భవనంలో అన్ని పనులు పూర్తి చేయడం కష్టమని అదనంగా మరో 10 లక్షలు అవసరమని కాంట్రాక్టర్ అధికారుల దృష్టికి తెచ్చాడు. వారి ఆమోదం మేరకు కాంట్రాక్టర్ భవన నిర్మాణ పనులు దాదాపుగా పూర్తి చేశాడు. అయినప్పటికీ ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాకపోవడంతో చివరి దశలో పనులు నిలిపివేయడమే కాకుండా భవనానికి తాళం వేసుకున్నాడు. దీంతో ప్రస్తుతం గ్రంథాలయాన్ని అద్దె భవనంలో అసౌకర్యాల మధ్యన నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది.

తగ్గిన పాఠకుల సంఖ్య

పట్టణంలో ప్రస్తుతం అద్దె షెటర్లో గ్రంథాలయం అసౌకర్యాల మధ్యన కొనసాగుతోంది. గతంలో గ్రంథాలయానికి 150 మంది వరకు పాఠకులు వస్తుండగా స్థలాభావం కారణంగా ప్రస్తుతం కేవలం 25 మంది పాఠకులు మాత్రమే వస్తున్నారు. ప్రస్తుతం గ్రంథాలయంలో నిత్యం 14 దినపత్రికలు అందుబాటులో ఉంటాయి. అంతేకాకుండా ఆయా పోటీ పరీక్షలకు సంబంధించిన 700 పుస్తకాలు, ఇతర మ్యాగ్జిన్లు పాఠకుల కోసం ఉన్నాయి.

డిసెంబర్‌లో ప్రారంభిస్తాం



గత ప్రభుత్వంలో కాంట్రాక్టర్‌కు రావాల్సిన అదనపు నిధులు మంజూరు కాలేదు. ఇప్పటికే కాంట్రాక్టర్‌తో చర్చించి నిధులు సర్దుబాటు చేస్తామని హామీనిచ్చాం. కొత్త భవనంలో అన్ని పనులు పూర్తిచేసి డిసెంబర్ మొదటి వారంలో ప్రారంభించి పాఠకులకు అందుబాటులోకి తీసుకొస్తాం.

– మధుసూదన్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ, చైర్మన్

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి

ఎస్‌ఐ నవీన్‌రెడ్డి

షాబాద్: వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి, ప్రమాదాల నివారణకు కృషి చేయాలని ఎస్‌ఐ నవీన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని హైతాబాద్ గ్రామంలో షాబాద్–శంషాబాద్ రహదారిపై మాజీ సర్పంచ్ కావలి మల్లేశ్, బీఆర్‌ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గంగిడి భూపాల్‌రెడ్డి రోడ్డు ప్రమాదాల నివారణకు గాను ప్రమాద సూచిక బోర్డులను ప్రారంభించారు. శంషాబాద్ లిమ్స్ ఆస్పత్రి యాజమాన్యం సహకారంతో బోర్డులు ఏర్పాటు చేశామని, యాజమాన్యానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలుపుతున్నారన్నారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ నవీన్‌రెడ్డి మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలు జరగకుండా అందరూ తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. గ్రామాల్లో 18 ఏళ్లు కూడా నిండని యువకులు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలని, కారు నడిపేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసుశాఖ ఆధ్వర్యంలో చర్యలు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ లక్ష్మయ్య, మాజీ వార్డుసభ్యులు శివరాజ్, ఇస్తారయ్య, జంగయ్య, కుమార్, రామకృష్ణ, సాయిలు, సురేశ్, లోహిత్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, రవీందర్రెడ్డి, మహిపాల్‌రెడ్డి, ఆనంద్, నరేశ్, శంకర్, శ్రీనివాస్, రమేశ్, గోవర్ధన్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, శివ, నితిన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



షాబాద్–శంషాబాద్ రోడ్డులో బారికేడ్లను ప్రారంభిస్తున్న ఎస్‌ఐ నవీన్‌రెడ్డి, నాయకులు

పారిశుద్ధ్యం.. అస్తవ్యస్తం

- రోడ్లపైనే పారుతున్న మురుగునీరు
- దుర్వాసనతో ఇబ్బంది పడుతున్న స్థానికులు
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు



మొయినాబాద్‌లో రోడ్డు పక్క నుంచి తీసిన కాల్వలో పారుతున్న మురుగునీరు

మొయినాబాద్: మండల కేంద్రంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. గ్రామం విస్తరించి కొత్తగా ఏర్పడిన కాలనీల్లో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేదు. దీంతో రోడ్లపైనే, కాల్వల ద్వారా డ్రైనేజీ నీరు పారుతోంది. మురుగునీరు రోడ్డుపై పారడంతో దుర్వాసన విజృంభిస్తుందని, ఈగలు, దోమలు చేరి రోగాలు వస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. మురుగునీటితో పాటు వీధుల్లో చెత్తాచెదారం పేరుకుపోయిందని, దీంతో సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొయినాబాద్ పంచాయతీ పరిధిలోని కొత్త కాలనీల్లో డ్రైనేజీ, రోడ్లు సరిగా వేయడం లేదని పంచాయతీ అధికారులను అడిగినా పట్టించుకోలేదని చెబుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మొయినాబాద్‌లో డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

క్రీడాకారుల అభ్యున్నతికి పెద్దపీట

కాంగ్రెస్ యువజన సంఘం అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న పురుషోత్తంరెడ్డి

షాద్‌నగర్: క్రీడాకారుల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కాంగ్రెస్ పార్లమెంటరీ యువజన సంఘం అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి అన్నారు. షాద్‌నగర్ మినీ స్టేడియం అభివృద్ధికి ప్రభుత్వం రూ.2.75కోట్లు మంజూరు చేయడంపై యువజన కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో క్రీడాకారులు ఆదివారం పట్టణంలోని మినీస్టేడియంలో టపాసులు కాల్చి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా షాద్‌నగర్‌లోని మినిస్టేడియం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసిందన్నారు. ఈ నిధులతో అథ్లెటిక్ ట్రాక్, వాకర్స్ ట్రాక్, స్టేడియం ప్రహరీ, జిమ్, ఇంటర్ నెట్ సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక చొరవ తీసుకొని మినీస్టేడియం అభివృద్ధికి నిధులు మంజూరు చేయించారన్నారు. అదేవిధంగా కొందుర్గు స్టేడియం నిర్మాణానికి 7.17 ఎకరాల భూమిని కేటాయించినట్లు, త్వరలో స్టేడియం నిర్మాణ పనులు ప్రభుత్వం ప్రారంభిస్తుందని తెలిపారు. గత పాలకులు పదేళ్ల కాలంలో క్రీడలను, క్రీడాకారులు పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలోనే క్రీడలకు మహర్దశ వచ్చిందన్నారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందెమోహన్, నాయకులు సయ్యద్ ఖదీర్, కబీర్ అహ్మద్, చిన్న, ముబారక్, సయ్యద్ అక్రమ్, బచ్చలి నరేశ్, ప్రవీణ్, మహ్మద్, కృష్ణ, రాము, సురేశ్, మురళీ, సాయివంశీ, మహేశ్, తేజ, అజయ్, అంకిత్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోండి

తహసీల్దార్ అజాంఅలీ

కేశంపేట: 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ అజాంఅలీ అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మండలంలో ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆయా గ్రామాల్లో బీఎల్‌ఓలు గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద అందుబాటులో ఉండి దరఖాస్తులను స్వీకరించారు. తహసీల్దార్ అజాంఅలీ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటరుగా నమోదుకు ఎన్నికల కమిషన్ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ గీత, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.



ఓటరు కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న తహసీల్దార్, నాయబ్ తహసీల్దార్

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఫిషర్‌మెన్ చైర్మన్ మహేందర్

మొయినాబాద్‌రూరల్: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఫిషర్‌మెన్ చైర్మన్ మహేందర్‌ముదిరాజ్, రాష్ట్ర వార్డు సభ్యుల ఫోరం అధ్యక్షుడు కొత్తపల్లి తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని బాకారం గ్రామంలో ఎలిగని భిక్షపతిగౌడ్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప మహాపడి పూజ ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాన్ని నర్కుడ ప్రాంతానికి చెందిన బొక్క కిట్టు గురుస్వామి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. పూజకు విచ్చేసిన భక్తులందరికీ స్వామివారి దర్శనంతో పాటు తీర్థప్రసాదాలు, ఆశీర్వాదాలు, అల్పాహారంతో పాటు భిక్ష నిర్వహించారు. కార్యక్రమంలో విజయనర్సింహ, బాల్‌రాజ్, తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ రాఘవరెడ్డి, మహేందర్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలో మంచి మార్కులు సాధించాలి



పరీక్షకు వెళ్తున్న విద్యార్థులతో హెచ్‌ఎం రవి

షాద్‌నగర్: విద్యార్థులు పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని హెచ్‌ఎం ఆవుల రవి సూచించారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న నేషనల్ మీన్స్ అండ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష (ఎన్‌ఎంఎంఎస్)ను ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. పరీక్షకు ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని విఠ్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు హెచ్‌ఎం హాల్‌టికెట్లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది ప్రతిభ కలిగిన విద్యార్థులు ఉన్నారని, ప్రతిభ కలిగిన పేద విద్యార్థులు తమ విద్యను కొనసాగించేందుకు కేంద్ర ప్రభుత్వం స్కాలర్‌షిప్ పరీక్షలు నిర్వహిస్తుందన్నారు. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రభుత్వం ఏడాదికి రూ.12వేలు నాలుగేళ్ల పాటు అందజేస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, చదువుల్లో రాణించి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కల్పన, శేఖర్, మల్లికార్జున శర్మ, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ సేవలు అభినందనీయం

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు రాములు

షాద్‌నగర్: పేదలకు ఉపయోగపడే విధంగా వాసవి క్లబ్ సభ్యులు చేస్తున్న సేవలు అభినందనీయమని క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఐతా రాములు అన్నారు. ఆదివారం పట్టణంలోని పద్మావతి కన్వెన్షన్ హాలులో వాసవియన్ విజయోత్సవం పేరుతో డిస్కాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐతా రాములు మాట్లాడుతూ.. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలకు ప్రపంచ స్థాయి గుర్తింపు లభించిందన్నారు. సమాజంలో కులమతాలకతీతంగా క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలన్నారు. ఈ సందర్భంగా క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్‌గా డాక్టర్ సరాపు అనంతం, సెక్రటరీగా బాదం జగదీశ్వర్, కోశాధికారిగా గంగిశెట్టి నవీన్‌కుమార్‌లు ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు దూరయ్య, భాస్కర్‌గుప్తా, దొంతు పాండురంగయ్య, చంద్రమౌళిగుప్తా, సూరిశెట్టి నర్సింహాగుప్తా, వాడకట్టు విజయ్‌కుమార్, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణానికి విరాళం



మల్లన్న దేవాలయ నిర్మాణానికి చెక్కు అందజేస్తున్న దాత సుధాకర్‌రెడ్డి

షాబాద్: మల్లికార్జునస్వామి దేవాలయ పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని దేవాలయ కమిటీ సభ్యులు పొన్న సుధాకర్‌రెడ్డి, దోనూరి గోపాల్ పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని సాయిరెడ్డిగూడ మల్లికార్జున స్వామి దేవాలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న మల్లికార్జునస్వామి దేవాలయానికి తమవంతు ఆర్థికసాయంగా లింగారెడ్డిగూడ గ్రామానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి పొన్న సుధాకర్‌రెడ్డి రూ.75లక్షల రూపాయల విరాళం చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అదే గ్రామానికి చెందిన దాతలు దోనూరి గోపాల్ రూ.31లక్షలు, విఠలయ్య రూ.11లక్షలు, మాజీ సర్పంచ్ అనంతరెడ్డి రూ.11లక్షలు, సంగారెడ్డి రూ.11లక్షలు, బండ అశోక్ రూ.9లక్షలు, వెంకట్‌రెడ్డి రూ.6లక్షలు, శేఖర్‌రెడ్డి రూ.6లక్షలు, శంకరయ్య రూ.5 లక్షలు జనార్ధన్‌రెడ్డి రూ.5లక్షల విరాళం చెక్కులను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. గ్రామస్తులు వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేవాలయాలను అందరి సహకారంతోనే అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకుంటే మానసిక ప్రశాంతత కలుగుతుందని తెలిపారు. పురాతన దేవాలయాల అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు సులోచనశేఖర్‌రెడ్డి, బోకుల లింగం, అనంతరెడ్డి, లక్ష్మయ్య, ఆలయ కమిటీ నిర్వాహకులు దోనూరి విఠలయ్య, శంకరయ్య, వెంకట్‌రెడ్డి, సాయిరెడ్డి, ముత్యాల్‌రెడ్డి, హన్మంతు, కరుణాకర్, అశోక్, గోపాల్‌రెడ్డి, మల్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, యాదయ్య, వేమారెడ్డి, వెంకట్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, జొగ్గురెడ్డి, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చేవెళ్ల: పాఠశాలలో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు చాలా ఏళ్ల తర్వాత అంతా ఒకచోట చేరి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన 2007–08 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు తమకు చదువులు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం వారి చదువుకున్న రోజులను గుర్తుచేసుకుంటూ సంతోషంగా గడిపారు. కార్యక్రమంలోపూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.


శంకర్‌పల్లిలో..

శంకర్‌పల్లి మండలంలోని టంగుటూరు పాఠశాలలో 1997–98 బ్యాచ్‌కు చెందిన 7వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. టంగుటూరు గ్రామంలోని పాఠశాల వద్ద వీరంతా కలుసుకొని పాతరోజులను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులను పిలిచి సన్మానించారు. సమ్మేళనంలో ఉపాధ్యాయులు పాండు, మల్లారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గుండాల్‌రావు, నరరేందర్, విఠల్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



శంకర్‌పల్లి: ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

వధువుకు పెళ్లి కానుక




యువతికి చీర, నగదు అందజేస్తున్న మాజీ సర్పంచ్ తదితరులు

కందుకూరు: మండల పరిధి బాచుపల్లి గ్రామానికి చెందిన పేద కుటుంబం శ్యాం, శాంతమ్మ కుమార్తె మమత వివాహం నేపథ్యంలో.. మాజీ సర్పంచ్ యాలాల శ్రీనివాస్ ఆదివారం యువతికి చీరతో పాటు రూ.పది వేల నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. గ్రామంలో నిరు పేదలకు తన వంతు సహాయం అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు.

మహాసభలను విజయవంతం చేయండి

సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు జగదీశ్



మాట్లాడుతున్న జగదీశ్

చేవెళ్ల: డిసెంబర్ 11, 12 తేదీలలో జరిగే సీపీఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు జగదీశ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్ భవన్‌లో ఆదివారం సీపీఎం పార్టీ చేవెళ్ల డివిజన్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జగదీశ్ మాట్లాడుతూ.. పేద ప్రజల సమస్యలపై పార్టీ నిరంతరం పోరాటం చేస్తోందన్నారు. గత మహాసభ నుంచి ఇప్పటివరకు జరిగిన కార్యక్రమాలపై సమీక్ష చేశారు. చేవెళ్ల డివిజన్ అభివృద్ధి గురించి, ప్రజల సమస్యలపై వాటిని ఎలా పరిష్కరించాలనే విషయాలపై కమిటీలో చర్చించారు. భవిష్యత్‌లో పార్టీ ఆదేశాలతో పేద ప్రజల సమస్యలపై నిర్విరామంగా అనేక ఉద్యమాలు నిర్వహించాల్సి ఉంటుందని చెప్పారు. రాబోయే జిల్లా పార్టీ మహాసభలను పెద్దఎత్తున విజయవంతం చేయాలని ఈ దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా చేవెళ్ల డివిజన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో చేవెళ్ల డివిజన్ కార్యదర్శిగా అల్లి దేవేందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీలో 8 మంది సభ్యులతో పూర్తిస్థాయిలో కమిటీని నియమించారు. సమావేశంలో పార్టీ ప్రజాసంఘాల డివిజన్ నాయకులు ప్రవీణ్‌కుమార్, ప్రభుదాస్, అరుణ్‌కుమార్, శ్రీనివాస్, స్వామిగౌడ్, తేజ, పవన్‌కుమార్, జంగయ్య, మహేశ్, సాయిబాబా తదితరులు ఉన్నారు.

క్లుప్తంగా

నేటి నుంచి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

షాద్‌నగర్: మండల పరిధిలోని మొగిలిగిద్ద గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామాంజనేయస్వామి దేవాలయంలో ఈ నెల 25 నుంచి 28 వరకు దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కక్కునూరి వెంకటేశ్‌గుప్తా, అన్మారి వెంకటయ్య తెలిపారు. దేవాలయంలో లక్ష్మణ, గణపతి, నాగదేవత, శివ, నందీశ్వర, నవగ్రహ, ధ్వజ, శిఖర దేవతా ప్రతిష్ఠ మహోత్సవాన్ని నాలుగురోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపీ విరూపాక్ష విద్యారణ్యభారతి స్వామీజి ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం జరుగుతుందని, భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అసెంబ్లీ ఇన్‌చార్జి భీంభరత్

షాబాద్: ఆపదలో ఉన్న పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అసెంబ్లీ ఇన్‌చార్జి పామెన భీంభరత్ పేర్కొన్నారు. ఆదివారం గుండెపోటుతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న షాబాద్ సహకార సంఘం వైస్ చైర్మన్ మద్దూరు మల్లేశ్‌ను పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు చికిత్స నిమిత్తం రూ.50వేల రూపాయల ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ నాయకులు, కార్యకర్తలకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. అత్యవసర సమయంలో ఆస్పత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు సీఎం సహాయ నిధి నుంచి ఆర్థికసాయం అందజేసి వారికి ఆస్పత్రి ఖర్చులు భారం కాకుండా చేస్తామన్నారు.

రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

షాద్‌నగర్‌రూరల్: రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో కమ్మదనం క్రికెట్ అకాడమీ విద్యార్థినులు సత్తా చాటారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను ఆదివారం ప్రిన్సిపాల్ విద్యుల్లత అభినందించారు. ఖమ్మం జిల్లా బాలికల గురుకుల పాఠశాలకు చెందిన గ్రీష్మ, మనీషా, గౌరీమంజరి, ప్రణవి కమ్మదనం గురుకుల పాఠశాలలోని క్రికెట్ అకాడమీలో శిక్షణ తీసుకుంటూ ఇక్కడే చదువుకుంటున్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 18 నుంచి 22 వరకు గుంటూరులోని ఎంఎస్‌కే ప్రసాద్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జట్లు తలపడగా.. అండర్–15 విభాగంలో తెలంగాణ జట్టు తరఫున గ్రీష్మ(కెప్టెన్, కీపర్, బాట్స్ ఉమెన్), మనీషా(బ్యాట్ ఉమెన్), గౌరీమంజరి(బౌలర్, ప్రణవి(స్పిన్నర్) బరిలోకి దిగారు. ఈ పోటీలలో ప్రతిభను కనబరిచిన తెలంగాణ జట్టు ఆంధ్రప్రదేశ్ జట్టుపై 3–1తో గెలుపొందింది. రాష్ట్రస్థాయిలో విజయం సాధించిన కమ్మదనం క్రికెట్ అకాడమీ విద్యార్థినులను ప్రిన్సిపాల్ విద్యుల్లత, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో క్రికెట్ అకాడమీ కోచ్ అబిద్, పీడీ నిరోషా, పీఈటీ నర్మద, రమ్యభార్గవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు సాయం

కేశంపేట: కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య అన్నారు. మండల పరిధిలోని కోనాయపల్లి గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త చుక్క వెంకటేశ్‌గౌడ్ ఆదివారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న అందె బాబయ్య గ్రామానికి చేరుకొని మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పార్టీ కార్యకర్తలకు, వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటుందన్నారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం రూ.5వేల ఆర్థికసాయాన్ని కుటుంబ సభ్యులకు ఆయన అందించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు రఘురాంగౌడ్, నర్సింహ, కుమ్మరి మహేశ్, మణికంఠ, అంజయ్య పాల్గొన్నారు.

ఆర్థికసాయం

కేశంపేట: మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో బైండ్ల నర్సమ్మ మృతి చెందింది. మృతురాలిది నిరుపేద కుటుంబం కావడంతో అంత్యక్రియల నిమిత్తం గ్రామానికి చెందిన కానం ప్రేమ్‌కుమార్‌గౌడ్ రూ.5వేల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

మొగులయ్యకు ఉత్తమ ఎఫ్‌ఎస్‌సీ అవార్డు

కొందుర్గు: జిల్లేడ్ చౌదరిగూడ మండలం వీరన్నపేటకు చెందిన మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు మొగులయ్య ఉత్తమ ఎఫ్‌ఎస్‌సీ అవార్డు అందుకున్నారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా రాష్ట్ర కో–ఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ చైర్మన్ సాయికుమార్ చేతుల మీదుగా తాను అవార్డు, ప్రశంస పత్రం అందుకున్నానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు తన పట్ల మరింత బాధ్యత పెంచిందని గ్రామ మత్స్య సహకార సంఘ సభ్యులకు మరిన్ని సేవలు అందిస్తానని పేర్కొన్నారు.